Guest Lecture on

**"Suicide Prevention"**

**(In view of World Suicide Prevention Day)**

**Organized by: National Service Scheme**

**11th September, 2018**




**Presidential remarks by Dr. V. Narayana Rao, Principal**



**Students at the Programme**




**Motivational Talk by Dr. RK Ayodhya, Psychiatrist**

# Paper Clippings

## ఆత్మహత్యలు సమాధానం కాదు

పాతబస్తీ, సెప్టెంబర్ 12: జీవితంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఆత్మహత్యలు సమాధానం కాదని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆర్కే అయోధ్య అన్నారు. కాకరపర్తి భవనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాలు, యూత్ రెడ్‌క్రాస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో 'సమస్యలకు ఆత్మహత్యలు సమాధానం కాదు' అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఆర్కే అయోధ్య మాట్లాడుతూ ఇటీవల సమాజంలో ప్రతి ఒక్కరూ తీవ్రమైన మానసిక ఒత్తిడులకు గురవుతున్నారని అన్నారు. దేశంలో మృతి చెందుతున్న యువతలో ప్రతి ముగ్గురిలో ఒకరూ ఆత్మహత్యలతోనే తమ జీవితాన్ని బలి చేసుకుంటున్నారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ దేశంలో 65 శాతంగా ఉన్న యువత చిన్న చిన్న సమస్యలకు సతమతమవుతూ జీవితాలను చలించటం బాధ కలుగుతుందన్నారు. తమ కళాశాలలో నిత్యం విద్యార్థులను కౌన్సిలింగ్ చేయటానికి ఒక సైకాలజిస్ట్‌ను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎస్ఐ శ్రీనివాసరావు, సైకాలజిస్ట్ శ్రావణికృష్ణ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రొగ్రామ్ ఆఫీసర్ వీ శేషగిరిరావు నిర్వహించగా యూనిట్ 1, 3 పీవోలు జే పాండురంగారావు, బీ సాగరిక, యూత్ రెడ్‌క్రాస్ యూనిట్ కన్వీనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న అయోధ్య

ANDHRA BHOOMI

## సమస్యలకు ఆత్మహత్యలు సమాధానం కాదు

### ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఆర్.కె.అయోధ్య

వన్‌టౌన్, సెప్టెంబరు 12 : జీవితంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఆత్మహత్యలు సమాధానం కాదని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఆర్.కె.అయోధ్య అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాలు, యూత్ రెడ్ క్రాస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో 'సమస్యలకు ఆత్మహత్యలు సమాధానం కాదు' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఆర్.కె.అయోధ్య మాట్లాడుతూ ఇటీవల సమాజంలో ప్రతి ఒక్కరు తీవ్రమైన మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని చెప్పారు.

యువత తమకు ఎదురయ్యే సమస్యల నుంచి తప్పించుకోవటానికి క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఆత్మహత్యలను నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. చైతన్య పూరిత కార్యక్రమాల ద్వారా ఆత్మహత్యలను నివారించాలని యువతకు పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ తమ కళాశాలలో నిత్యం విద్యార్థులను కౌన్సెలింగ్ చేయటానికి ఒక సైకాలజిస్ట్‌ను నియమించామన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎస్సై శ్రీనివాసరావు, సైకాలజిస్ట్ శ్రావణి కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వి.శేషగిరిరావు, జె.పాండురంగారావు, బి.సాగరిక, యూత్ రెడ్ క్రాస్ యూనిట్ కన్వీనర్ ఎం.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఆర్.కె.అయోధ్య, హాజరైన విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Thu, 13 September 2018
https://epaper.andhrajyothy.com/c/32158965

Guest Lecture on

**"Suicide Prevention"**

**(In view of World Suicide Prevention Day)**

**Organized by: National Service Scheme**

**11th September, 2018**

## Suicide-Not a solution to problems

Suicide is not an answer or solution to problems posed by life stated Dr. R. K. Ayodhya well known Psychiatrist of Vijayawada. The NSS Units of KBN College organised a seminar on "Suicide- not a solution to problems".

Dr. R. K. Ayodhya who was the chief guest of the seminar stated that in the present day society acute psychological stress is a common problem faced by everyone. There might be many medical terms used to refer to this problem but people especially youth resort suicides in haste in order to escape from their problem. Statistics reveal that for every 30 seconds there in someone who commits suicide in the world. This shows the severity of the problem. It is the youth which moulds the destiny of the country and this tendency is not good for the society and the country. It leaves the parents shattered who suffer from severe disappointment and depression expresses their feelings to others.

It is our duty to insist confidence in such persons and help them overcome their condition. Awareness programmes on this problem help to prevent suicides among youth. Principal Dr. V. Narayana Rao expressed his sadness our 65% of youth ending their lives for petty reasons when they have to contribute for the progress and development of the country.

He stated that a psychologist was appointed to council the students of the college. The program was convened by NSS Unit- II Program officer Sri V. Seshagiri Rao, Unit-I Program officer Ms. Sagarika, Unit-III Programme officer Sri. J. Panduranga Rao and Youth Red Cross Officer Dr. M.V. Srinivasa Rao.